క్లుప్తంగా

ఈద్గా ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

సంగెం : మండలంలోని నార్లవాయి గ్రామంలోని జామమజీద్ ఈద్గా, కబ్రస్తాన్ ప్రహరీ నిర్మాణానికి ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈద్గా ప్రహరీ నిర్మాణం కోసం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రూ.9.90 లక్షలు మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కోడూరి రజిత, మామిడాల సుదర్శన్, ఎంపీటీసీ కట్ల సుమలత, ఉపసర్పంచ్ మాదినేని కోటి, కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ అలీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్మాయిల్, నాయకులు సాధిక్‌పాషా, ప్రకాష్, రాజు, హరిశంకర్, రాజమౌళి, కుమారస్వామి పాల్గొన్నారు.

కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



గీసుకొండ : మండలంలోని ఆరెపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఎంపీపీ బీమగాని సౌజన్య శుక్రవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలీల గోడును పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీటి, నీడ, ఇతర వసతులు కల్పించాలని కోరారు.

మహిళలకు ప్రత్యేక పోస్టల్ పథకం

వర్ధన్నపేట : కేంద్ర ప్రభుత్వం అధిక వడ్డీతో మహిళల కోసం ప్రత్యేకంగా 'మహిళ సమ్మాన్ సేవింగ్స్' పథకాన్ని ప్రవేశపెట్టిందని వర్ధన్నపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుమన్ తెలిపారు. మహిళలు ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకునేలా మహిళ సమ్మాన్ సేవింగ్ ఖాతాను ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ పథకంలో వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయొచ్చని, 7.5 శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. ఈ పథకం మైనర్ బాలికలకు సైతం వర్తిస్తుందని చెప్పారు. ఇతర వివరాల కోసం పోస్టాఫీసుల్లో సంప్రదించాలని కోరారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుకు 26 వరకు గడువు

రాయపర్తి : రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 26 వరకు గడువు ఉందని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ తెలిపారు. ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. సొంత స్థలం ఉండి ఈ పథకం కింద ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.3 లక్షలు సాయం అందించనుందని తెలిపారు. తహసీల్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలు ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లతోపాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో జత చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం



పర్వతగిరి : తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన పట్టాపురం ఏకాంతంగౌడ్‌ను మండలంలోని వడ్లకొండ గ్రామంలో తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు గురువారం రాత్రి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు వల్లందాస్ వెంకన్న, మండల కన్వీనర్ వల్లందాస్ వెంకటయ్య, వల్లందాస్ ఐలయ్య, మంద వెంకన్న, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వల్లందాస్ రాజు, ఉపాధ్యక్షుడు వల్లందాస్ చిన్న, మంద సాంబరాజు, భాస్కర్, అక్రమ్, బాబుజగ్జీవన్ రామ్ యూత్ గౌరవ అధ్యక్షుడు కంది సుధాకర్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపు కాల్స్‌పై ఫిర్యాదు

చెన్నారావుపేట : తనకు వారం రోజులుగా తెలియని నంబర్ నుంచి ఫోన్ చేసి బెదిరిస్తున్నారంటూ మండలంలోని శంకరంతండాకు చెందిన బానోతు బిచ్చ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. అనంతరం విలేకరులతో బిచ్చ మాట్లాడారు. ఫోన్ చేసి బూతులు తిడుతున్నారని, లక్ష రూపాయలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని తెలిపారు. విచారణ చేస్తామని ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

రేపు విగ్రహ ప్రతిష్ఠాపన

పరకాల: పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయంలో శ్రీమేధా దక్షిణమూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉద్యోగస్తులకు అండగా ప్రభుత్వం

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : ప్రభుత్వ ఉద్యోగస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వీఆర్ఏల సంఘం(బీఆర్టీయూ అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగుల, కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉండాలనే కాంక్షతో సీఎం వేతనాలు పెంచారని చెప్పారు. తాజాగా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న వారిని రెగ్యూలర్ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు వీఆర్ఏలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజులపాటి అశోక్, జిల్లా అధ్యక్షుడు ఐలేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, నాయకుడు రాజేష్, రవి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, డివిజన్ అధ్యక్షుడు శీలం రాజు, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు భిక్షపతి, స్రవంతి, రవి, అనిల్, సురేష్, శోభ, శ్రీలత, కృష్ణప్రసాద్, రాజశేఖర్, శ్రీను, సారయ్య, రమేష్ పాల్గొన్నారు.



నర్సంపేట : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీఆర్ఏలు

పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేయిస్తా

నర్సంపేటలోని లేబర్ కార్యాలయ పరిధిలో పెండింగ్ అన్ని క్లెయిమ్స్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు త్వరలోనే డబ్బులు విడుదల చేయిస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పలువురు బాధితులు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సమస్య పలుమార్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈనెల 23న కలెక్టర్ సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. పెండింగ్ క్లెయిమ్స్ క్లియర్ చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.



శ్లోకకు స్వీట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

విద్యార్థినికి అభినందన

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన అల్లి శ్లోక హైదరాబాద్‌లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో చదువుకుని పదో తరగతిలో 10 జీపీఏ సాధించగా ఆమెను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభినందించారు. స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నల్లబెల్లి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్ల మల్లారెడ్డి (80) మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు పరామర్శించారు. మృతుడి కొడుకైన దేవేందర్‌రెడ్డిని ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కేయూ పాలక మండల సభ్యుడు డాక్టర్ గుండాల మదన్ కుమార్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



నెక్కొండ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్, తదితరులు



దుగ్గొండి : బొబ్బరోనిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకేషి శోభ

నెక్కొండ : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని జెడ్పీటీసీ లావుడ్యా సరోజన, నెక్కొండ పీఏసీఎస్ చైర్మన్ మారం రాము తెలిపారు. మండలంలోని పెద్దకొర్పోలు, నాగారం, చిన్నకొర్పోలు, వాగ్యానాయక్ తండా గ్రామాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యం నాణ్యతతో ఉండేలా చూడాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు కొనుగోళ్లు చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మహ్మద్ మైబూబ్‌పాషా, జల్లె సుదర్శన్, కర్ర వెంకట్‌రెడ్డి, లావుడ్యా హరికిషన్, వైస్ చైర్మన్ మెండె వెంకన్న, సీఈఓ మోడెం సురేష్, డైరెక్టర్లు గోపీనాయక్, సొరపు శ్రీనివాస్, రెడ్డబోయిన కుమారస్వామి, కొయ్యడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని బొబ్బరోనిపల్లి, దేశాయిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు శంకేషి శోభ, పాశం పోశాలు ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో 'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2060, 'బీ' గ్రేడ్ ధాన్యానికి రూ.2040 చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు అన్నారపు లలిత, ఏఈఓ రాజేష్, సీసీలు పద్మ, బొల్లం సావిత్రి, కృష్ణవేణి, ఆదిరెడ్డి, జ్యోతి, స్వరూప, రజిత పాల్గొన్నారు.



నల్లబెల్లి : నారక్కపేటలో..

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వక్కల మల్లక్క ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చెన్నమల నర్సయ్య, నాయకులు వక్కల చంద్రమౌళి, మోర్తాల రామారావు, పాగుల పైడి, ముట్టినేని చంద్రశేఖర్, మెట్టే రాజు, ఐకేపీ ప్రతినిధులు పాలుమారు రమ, కదిరిక రాణి, వీఓఏ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

తరుగు తీస్తే చర్యలు తప్పవు



వర్ధన్నపేట : రైతులు తీసుకొచ్చిన ధాన్యంలో తరుగు తీస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని సీఐ సదన్‌కుమార్, ఎస్సై రామారావు స్పష్టం చేశారు. వర్ధన్నపేట, ఇల్లంద గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు తాలు, మట్టిపెల్లలు లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సంగెం : వీఆర్ఏలను రెగ్యులర్ చేసేందుకు కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహసీల్ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి వీఆర్ఏలు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు బోగి లింగయ్య, గాయపు నరేందర్, జీజుల సత్యదేవ్, ఆకుల ప్రవీణ్, సుదర్శన్, రజిత, శంకర్, సుధాకర్, నవీన్, ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



చెన్నారావుపేట: మొక్కలు ఎండకుండా సంరక్షించాలని ఎంపీఓ శ్రీధర్‌రాజు తెలిపారు. మండలంలోని ఖాదర్‌పేట, గొల్లపల్లి గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. కార్యదర్శులు, ఎఫ్ఏలకు పలు సూచనలు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన లింగాల ఎల్లయ్య మృతి చెందగా అతడి అంత్యక్రియల కోసం బాధిత కుటుంబానికి స్థానికుడైన స్టేట్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ శుక్రవారం రూ.5 వేలు సాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చాడ కొమురారెడ్డి, ఏనుగుల సాంబయ్య, కర్ణకంటి రాంమూర్తి, బండారి నరేందర్, ముల్క సత్యనారాయణ, బోడకుంట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులపై నిర్లక్ష్యం

నెక్కొండ : గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) మండల అధ్యక్షుడు భూక్య నరేష్ విమర్శించారు. పంచాయతీ కార్మికుల వేతన బకాయిలు ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ పర్వీన్ కై సర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నరేష్ మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు, ఉద్యోగులకు సుమారు 10 నుంచి 6 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వేతన బకాయిలు చెల్లించడంతోపాటు ప్రతినెలా ఒకటో తేదీన వేతనం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, నాయకులు శివరాజు, కృష్ణ, మధార్, రాకేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెరుగైన వైద్యసేవలే ప్రభుత్వ లక్ష్యం

నెక్కొండ : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ తెలిపారు. మండలంలోని అలంకానిపేట గ్రామంలోని పీహెచ్‌సీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పేదలకు ప్రభుత్వ వైద్యం అందేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ఇటీవల రెండో విడత ×కంటి వెలుగు¥ కార్యక్రమం విజయవంతం కావడంలో కృషి చేశారంటూ వైద్యాధికారి అరుణ్‌కుమార్‌ను అభినందించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. సమావేశంలో నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్, సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మీ, ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ రమేష్‌నాయక్

స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ధర్నా

గీసుకొండ : గొర్రెకుంటలోని ఏకశిల జంక్షన్ వద్ద స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శుక్రవారం రోడ్డుపై ధర్నా చేశారు. ఏకశిల జంక్షన్ ప్రమాదాలకు నిలయంగా మారిందని, పలుమార్లు గ్రీవెన్స్‌లో అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని, తాజాగా డీసీఎం వాహనం ఆటోను ఢీకొని ఆటో డ్రైవర్ కాళ్లు విరిగాయని తెలిపారు. కాంగ్రెస్, దళిత శక్తి ప్రోగ్రామ్ (డీఎస్పీ) పార్టీలు ధర్నాకు మద్దతిచ్చాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 15వ డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్, ల్యాదల్ల సంపత్, డీఎస్పీ నాయకులు సిలువేరు రవి, సిరిమిల్ల శరత్‌చంద్ర, కంచర్ల కిరణ్, గుడిపాక వరుణ్, ల్యాదల్ల ప్రశాంత్, జన్ను రాజు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న స్థానికులు, నాయకులు

శివాలయ పునర్నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట గ్రామంలోని పాత శివాలయ పునర్నిర్మాణం కోసం రంగశాయిపేట ఎంఎస్ హోమ్స్ సంస్థ అధినేతలు జనగాం మల్లికార్జున్, బత్తిని ఉమాశంకర్, వీరభద్రయ్య ఆలయ కమిటీకి శుక్రవారం రూ.3 లక్షలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోత్ పద్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జనగాం రమేష్, నాయకులు బండెల రమేష్‌బాబు, సురేందర్, లింగమూర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న ఎంఎస్ హోమ్స్ అధినేతలు

నాణ్యమైన ఎరువులనే విక్రయించాలి

వర్ధన్నపేట : రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే విక్రయించాలని దుకాణాదారులకు సీఐ సదన్‌కుమార్, ఎస్సై రామారావు స్పష్టం చేశారు. పట్టణంలోని ఎరువులు, విత్తనాలు షాపుల్లో శుక్రవారం వారు ఆకస్మిక తనిఖీ చేశారు. విత్తనాలను, ప్యాకెట్లపై ఎక్స్పైరీ తేదీని, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. అనంతరం సీఐ, ఎస్సై మాట్లాడారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

రైస్ మిల్లుల్లో..

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నుంచి తరుగు తీసి తరలిస్తున్నారన్న ఫిర్యాదుపై మండలంలోని చెన్నారం గ్రామంలోని రైస్ మిల్లుల్లో టాస్క్‌ఫోర్స్, పోలీసులు తనిఖీ నిర్వహించారు. అలాగే ఇల్లంద, కొత్తపల్లి గ్రామాల్లోని మిల్లుల్లో ఎస్సై రామారావు సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. లక్ష్మీ గణపతి రైస్ మిల్లులో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీ చేసింది.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని పురుగులు, ఎరువులు, విత్తనాల షాపుల్లో ఎస్సై సైనాల నగేష్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు తప్పని సరిగా రసీదు ఇవ్వాలని, స్టాక్ వివరాలు నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని చెప్పారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలోని ఎరువుల, విత్తనాల షాపులను ఎస్సై తిరుపతి తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.



వర్ధన్నపేట : తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సై

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, పెర్కవేడు గ్రామాలోని ఫెర్టిలైజర్ షాపుల్లో ఎస్సై బండారి రాజు తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని షాపుల యజమానులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోలీసులు సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎస్సై ఎం.భరత్ తనిఖీలు నిర్వహించారు. బిల్లులు లేకుండా ఎవరైనా పత్తి విత్తనాలు విక్రయిస్తే వారి వద్ద కొనుగోలు చేయొద్దని రైతులకు ఎస్సై సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై సీతారాములు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : స్థానిక సీడ్స్ షాపుల్లో ఎస్సై తోట మహేందర్ తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో షాపు యజమాని రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించండి

నర్సంపేట : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజాసమస్యలపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు కోరారు. పట్టణంలో ఆ పార్టీ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడారు. సుందరయ్య శ్వాస ఉన్నంత వరకు పేదల కోసం పోరాడారని తెలిపారు. సుందరయ్య ఆశయ సాధనకు పురంకితం అవుతామని ప్రతినబూనారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక మతోన్మాద ఫాసిస్టు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడతామని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు కలకోట అనిల్, ఎండీ.ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, గణిపాక ఇంద్ర, తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి, లక్ష్మి, రాజేష్, కమల్, ప్రశాంత్ పాల్గొన్నారు.



నర్సంపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

పర్వతగిరి : మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి మాదాసి యాకోబు నివాళులర్పించి మాట్లాడారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిన్నపెల్లి కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సీపీఎం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బి.బిట్టు, శ్రీనివాస్, రాజు, బాబు, చేరాలు పాల్గొన్నారు.

తడి-పొడి పద్ధతిలో సాగు చేయాలి

చెన్నారావుపేట : రైతులు తడి-పొడి పద్ధతిలో వరి సాగు చేయాలని వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్‌లో కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, పోతన ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడారు. వరిలో నీరు ఎక్కువగా పెట్టడం వల్ల వరి వేర్లకు ఆక్సీజన్ అందక మిథైన్ వాయువు ఉత్పత్తి పెరిగి వాతావరణం కలుషితం అవుతుందన్నారు. నీరు తక్కువగా పెట్టడం వల నీటి వృథాను తగ్గించవచ్చన్నారు. ఈ పద్ధతిలో రెండు పంటలు సాగు చేసిన రైతులకు ఎకరానికి రూ.800 ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గడిపెల్లి దేవేందర్, రవీందర్, అజ్మీర భరత్, ఏఈవో రఘు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

నానునాయక్ ఆశయ సాధనే ధ్యేయం

రాయపర్తి : ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నాయకుడు గుగులోతు నానునాయక్ ఆశయ సాధనే ధ్యేయంగా సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. మండలంలోని జయరాంతండా (ఎస్)లో శుక్రవారం నానునాయక్ ద్వితీయ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నానునాయక్ విగ్రహానికి కుమారస్వామి, రమేష్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం నానునాయక్ పోరాడినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి, నాయకులు నర్ర ప్రతాప్, కుసుంబ బాబూరావు, సుంచు జగదీశ్వర్, మహమ్మద్ రాజా, గుగులోతు అరుణ్‌నాయక్, కందికొండ కుమారస్వామి, నగేష్, మాలి ప్రభాకర్, నర్సయ్య, తానికొండ రంగారావు, కాగిత వెంకన్న, మంద బాబు, ఎల్లయ్య, యాకయ్య, కోట్యా తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నాయకుడు నానునాయక్ ఆశయ సాధనకు పోరాడతామని ఆ పార్టీ సీనియర్ నాయకుడు నాగెల్లి కొమురయ్య తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నానునాయక్ రెండో వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. నానునాయక్ చిత్రపటానికి సీనియర్ నాయకుడు నాగెల్లి కొమురయ్య పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నానునాయక్ గిరిజన పేద కుటుంబంలో పుట్టి ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపించాడని తెలిపారు. నానునాయక్ మృతి బహుజన ప్రజాఉద్యమాలకు తీరని లోటన్నారు. మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాడని గుర్తు చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకుడిగా ఉద్యమాలు నిర్మించాడని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి, డివిజన్ కమిటీ సభ్యులు బుడిమే సురేందర్, కర్నె సాంబయ్య, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ.మాషుక్, యాకూబ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : నివాళులర్పిస్తున్న నాయకులు